◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

NEED 24 NEWS
हर ख़बर, हर शहर

నీడ్ 24 న్యూస్

ప్రతి వార్త, ప్రతి నగరం

◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

DIGITAL E-PAPER

PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577

GST
GSTIN 24CINPG0564Q1ZT

UDYAM REGISTERED
UDYAM-GJ-14-0003714

◆ DIGITAL NEWS NETWORK ◆
భారత విశ్వసనీయ బహుభాషా డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్
11+ Languages | 24×7 Live | e-Paper Daily

మా App డౌన్‌లోడ్ చేయండి
Download on the App Store
GET IT ON Google Play

www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:

తేజ్ | సటీక్ | నిష్పక్ష | జనహిత్ మే | సచ్ కీ ఆవాజ్ | జన-జన్ కీ ఆవాజ్ | నిడర్ పత్రకారిత

TELANGANA | నీడ్ 24 న్యూస్ · ప్రతి వార్త, ప్రతి నగరం | 23 November 2026

కొర్ర బాబికి మద్దతుగా పనసపల్లిలో వైసీపీ ప్రచార హోరు ఇంటింటా పర్యటించి ఓట్లు అభ్యర్థించిన ఎంపీపీ లీలా ప్రసాద్



జీకే వీధి మండలం పనసపల్లి పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి కొర్ర బాబికి మద్దతుగా ఎంపీపీ పూజారి లీలా ప్రసాద్‌తో పాటు పార్టీ నాయకులు ఆదివారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు తెలుసుకున్నారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తామని అభ్యర్థి తరఫున తెలిపారు. బ్యాలెట్ పేపర్‌లో ఆరో స్థానంలో ఉన్న టీ సాసర్ గుర్తును గుర్తించి ఓటు వేయాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

గ్రామాభివృద్ధికి కొత్త ఆలోచనలతో శెట్టి నాగేశ్వరరావు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.. ఓటర్లకు అభ్యర్థన



గూడెంకొత్తవీధి పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ అభ్యర్థి శెట్టి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు బస్టాండ్ నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అందరి సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.ఈ నెల 26న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో 11వ స్థానంలో ఉన్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు అందించాలని శెట్టి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

— Reporter Lammasingi Raju

దొడ్డి కొండలో కాసులమ్మకు మద్దతుగా వైసీపీ ప్రచారం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ



దామనపల్లి పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి కాసులమ్మ ఆదివారం దొడ్డి కొండ గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కాసులమ్మ మాట్లాడుతూ పంచాయతీలోని గ్రామాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో వంతల చంటిబాబు, కొర్రా గోవిందరావు, కొర్రా విక్టర్ బాబు, పాంగి సుబ్బారావు, జూర్రా రమణబాబు, చెదల చిట్టిబాబు, వంతల రాజ్‌కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

జీకే వీధి పంచాయతీకి సేవ చేయడమే నా సంకల్పం అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తా: దొండ కొండమ్మ



జీకే వీధి పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దొండ కొండమ్మ ప్రజల మద్దతు కోరుతూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామాల మధ్య ఎలాంటి వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించారు.ఈ నెల 26న జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో ఐదో స్థానంలో ఉన్న వంకాయ గుర్తును గుర్తించి ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని దొండ కొండమ్మ ఓటర్లను అభ్యర్థించారు.

— Reporter Lammasingi Raju

గ్రామాభివృద్ధికి కొత్త ఆలోచనలతో శెట్టి నాగేశ్వరరావు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.. ఓటర్లకు అభ్యర్థన



గూడెంకొత్తవీధి పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ అభ్యర్థి శెట్టి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు బస్టాండ్ నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అందరి సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.ఈ నెల 26న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో 11వ స్థానంలో ఉన్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు అందించాలని శెట్టి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

— Reporter Lammasingi Raju

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గ్రామానికొక అంబేద్కర్‌లా తయారవ్వాలి.. ఆయన ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలి

ఇచ్చోడ మండలంలోని దాభా (కే) గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు, ప్రాథమిక ఓటు హక్కు వల్లే తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామం నుంచి ఒక అంబేద్కర్‌లా ఎదిగే వ్యక్తి తయారవ్వాలని ఆకాంక్షించారు. దేశంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే సంకల్పంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని గుర్తుచేశారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కేటగిరీలో ఏర్పాటు చేసిన రోస్టర్ విధానంపై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కేటగిరీ 1, 2లో మహార్, మాల సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి, రోస్టర్ విధానంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ అంశంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

మహబూబాబాద్: తండాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం.. 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

తండాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం.. 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.

మహబూబాబాద్ జిల్లాలో అక్రమ మద్యం తయారీ, విక్రయాల నియంత్రనే లక్ష్యంగా పోలీసులు ఆదివారం మరిపెడ, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు, దాడులు నిర్వహించారు.

మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రపు తండా, మంచా తండాల్లో ఎస్ఐ వెంకన్న సిబ్బందితో కలిసి గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు చేశారు. గుడుంబా తయారీలో ఉన్న ముగ్గురిని గుర్తించారు. సుమారు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.మహబూబాబాద్ టౌన్ పరిధిలోని బాబు నాయక్ తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి, నంబర్ ప్లేట్లు లేని ఐదు ద్విచక్ర వాహనాలు, 25 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. తండా పెద్దలతో సమావేశమై సైబర్ నేరాలు, మోటార్ వాహన నిబంధనలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, గుడుంబా వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ప్రజలు అక్రమ కార్యకలాపాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు..

— Bommeraboina Hareesh, Warangal

ఆదిలాబాద్: తాంసి బస్టాండ్ వద్ద రైల్వే అండర్ పాస్ పనులు



ఆదిలాబాద్ లోని తాంసి బస్టాండ్ సమీపంలో రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

ఈ ప్రాంతంలో ప్రజలు, వాహనదారుల రాకపోకలకు మరింత సౌకర్యం కల్పించే లక్ష్యంతో పనులు చేపట్టారు. అండర్ పాస్ నిర్మాణం పూర్తయితే రైల్వే మార్గం వద్ద ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు రాకపోకలు సులభతరం కానున్నాయి.

పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

— M.SHIVA KUMAR

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ఐదో రోజు నిరసన కార్యక్రమం..



జనగాం జిల్లా కొడకండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ఐదో రోజు నిరసన

కొడకండ్ల లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ప్రజా JAC ఆధ్వర్యంలో ఐదో రోజు నిరసన కార్యక్రమం కొనసాగింది. స్కూల్ ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని స్థానికులు తమ డిమాండ్ ను బలంగా వినిపిస్తున్నారు. కొడకండ్ల ప్రాంత అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలోనే స్కూల్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించాలి.అని కోరారు అనంతరం రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు పేరం రాము, మస్రం వెంకటనారాయణ, మేడిపల్లి సోమన్న, బత్తుల వెంకన్న, రాయరపు ఉప్పలయ్య పాల్గొన్నారు.

— Bommeraboina Hareesh, Warangal

* కాకే వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు *



నాగలదిన్నె గ్రామానికి చెందిన కాకే పెద్ద ఆదేన్న గారి కుమారుడు చి|| కే వీరేష్, వధువు చి|| వర్షినిల వివాహ మహోత్సవం ఎమ్మిగనూరులోని ఉప్పర కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా జరిగిందిఈ శుభ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు నూతన వధూవరులు కే వీరేష్, వర్షిని దంపతులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారుఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆత్మీయులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు. వారి దాంపత్య జీవితం కలకాలం ఆనందమయంగా సాగాలని కోరుకుంటున్నాము.

— బోయ రాజు

ఆదిలాబాద్: ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు



ఆదిలాబాద్ పట్టణంలోని దాస్నాపూర్ కాలనీలో విద్యుత్ స్తంభానికి ఉన్న హైటెన్షన్ వైర్లకు చెట్ల కొమ్మలు దట్టంగా పెరిగి ప్రమాదకరంగా మారాయి. గాలి వీచినప్పుడు కొమ్మలు తీగలకు తగిలి షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందని, దీనికి తోడు స్తంభానికి అస్తవ్యస్తంగా చుట్టి ఉన్న కేబుళ్లు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

— M.SHIVA KUMAR

అవగాహన ర్యాలీ



ఆదిలాబాద్ రిమ్స్ నర్సింగ్ విద్యార్థులు, రెడ్ క్రాస్ సొసైటీ, SOMI ఆధ్వర్యంలో 'నేషనల్ వైడ్వాక్ ఫర్ నేచురల్ బర్తింగ్' అవగాహన ర్యాలీ నిర్వహించారు. కొందరు ముహూర్తాల పేరుతో ముందస్తు ఆపరేషన్లు చేయించుకుంటున్నారని, ముహూర్తాల కంటే తల్లీబిడ్డల ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని, అందరూ సహజ ప్రసవాల వైపు మొగ్గు చూపాలని DMHO సాధన కోరారు. సహజ ప్రసవం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరికీ ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు.

— M.SHIVA KUMAR

నికిత రాథోడ్‌కు రూ.16 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నికిత రాథోడ్‌కు రూ.16 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

పేద ప్రజలకు వైద్య చికిత్సలో అండగా ఉంటాం.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం అందిస్తాం

నెరడిగొండ: మండలంలోని బొరిగాం గ్రామానికి చెందిన నికిత రాథోడ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.16,000 విలువైన చెక్కును ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని, అలాంటి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం ఆగిపోకూడదనే ఉద్దేశంతో అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స పొందిన వారు సంబంధిత వైద్య బిల్లులు, అవసరమైన పత్రాలను తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అర్హత కలిగిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకున్న నికిత రాథోడ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ వినేశ్, మాజీ సర్పంచ్ పవన్, నాయకులు సాబ్లే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

రూ. 50 లక్షలతో సైడ్ డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



రూ. 50 లక్షలతో సైడ్ డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

వసతులతో అభివృద్ధి చేస్తాం

నెరడిగొండ: మండల కేంద్రంలోని విజయ్ రెడ్డి కాలనీలో రూ. 50 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలోనే నెరడిగొండను సీసీ రోడ్లతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, సాబ్లే సంతోష్, సుజీల్, అధికార ప్రతినిధి మొట్టే కిరణ్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

ధాబా (బి)లో ఘనంగా కాకడ హారతి – తులసి కళ్యాణం



ఇచ్చోడ: మండలంలోని ధాబా (బి) గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో కాకడ హారతి, తులసి కళ్యాణం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాకడ హారతి సమర్పించారు.

అనంతరం భక్తులు ప్రభాతభేరి నిర్వహిస్తూ గ్రామంలో ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నారాయణ స్వగృహంలో తులసి, ఉసిరి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా తులసి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

— M.SHIVA KUMAR

ఆదిలాబాద్: రోడ్డు భద్రతా కోఆర్డినేటర్ పోస్టుకు దరఖాస్తులు



ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా రోడ్డు భద్రతా కోఆర్డినేటర్ (DRSC) పోస్టును ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన స్థానిక అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు.

మొత్తం ఒక పోస్టు ఉండగా, అర్హులైన అభ్యర్థులు ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలి. పూర్తి వివరాల సందర్శించాలని సూచించారు. adilabad.telangana.gov.in వెబ్ సైట్ లో సందర్శించాలని సూచించారు

— M.SHIVA KUMAR

యాక్సిడెంట్



నెరడిగొండ మండలంలో చలి తీవ్రత పెరిగి ఉదయం పూట కశ్మీర్ను తలపించేలా దట్టమైన పొగమంచు కమ్ముకుంది. దీంతో జాతీయ రహదారి-44పై రెండు లారీలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డామని డ్రైవర్లు తెలిపారు. ఎన్హెచ్ఐఐ (NHAI) రోడ్ సేఫ్టీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

— M.SHIVA KUMAR

తొర్రూర్ పట్టణంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి.



పెద్దవంగర మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన బీరగని మల్లయ్య కుమార్తె వివాహ వేడుక శుక్రవారం రామ ఉపేందర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ గ్రామ సర్పంచ్ కొడకంటి యాకయ్య, కేతిరెడ్డి విక్రమ్ రెడ్డి, రమేష్, గిరగని రామస్వామి, యాదగిరి, తొర్రూరు మండల సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, ధర్మారపు వంశీకృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

— Bommeraboina Hareesh

పెద్దవంగర మండలం లో కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం లో

ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెద్దవంగర మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొండ్ర జైపాల్ (35)కు విజయవాడకు చెందిన లక్ష్మితో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత ఐదేళ్లుగా భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాల్లో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పది రోజుల క్రితం లక్ష్మి తన పుట్టింటికి విజయవాడ వెళ్లిపోయింది. అప్పటి నుంచి జైపాల్ తీవ్ర మనస్తాపానికి గురై సరిగా ఆహారం తీసుకోకుండా ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి భోజనం అనంతరం నిద్రపోయాడు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో కుటుంబ సభ్యులు లేచి చూడగా ఇంట్లో ఫ్యాన్ ఇనుప కొండికి లుంగీతో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే కిందకు దించి పరిశీలించగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తల్లి కొండ్ర ధనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కుమారుడి మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

— Bommeraboina Hareesh, Warangal

జీకే వీధి సర్పంచ్ బరిలో పసుపులేటి నాగమణి గొలుసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని జీకే వీధి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో కూటమి బలపరిచిన అభ్యర్థిగా పసుపులేటి నాగమణి నిలిచారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మద్దతుతో ఆమె ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు.ఈ సందర్భంగా తనకు కేటాయించిన గొలుసు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామ ప్రజలు తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరారు.

— Reporter Lammasingi Raju

పనిచేస్తా జీకే వీధి ఎంపీటీసీ బొబ్బిలి లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు



ఎంపీటీసీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆదరించిన ప్రతి ఓటరుకు బొబ్బిలి లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటానని చెప్పారు. పదవి ద్వారా ప్రజలకు మరింత చేరువై సేవలందించడమే తన లక్ష్యమని బొబ్బిలి లక్ష్మణ్ రావు వెల్లడించారు.

— Reporter Lammasingi Raju

ఉండండి- గెలుపే లక్ష్యంగా ఓటర్లతో మమేకం అవ్వండి



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని, ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.శుక్రవారం సర్పంచ్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ఏవైనా అభ్యంతరాలు, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా గొడవలకు దిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా సంబంధిత ఎస్సై లేదా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. కౌంటింగ్ సమయంలోనూ అభ్యర్థులు, ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి ప్రతి అంశాన్ని నిశితంగా గమనించాలని పేర్కొన్నారు. ఎన్నికలకు మిగిలిన ఈ నాలుగు రోజులు అభ్యర్థులకు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, కంబదూరు మాజీ సర్పంచ్ శ్రీరాములు, దండా వెంకటేశులు సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

— Kande Linga Prasad

నిరసన.. రాజీవ్ చౌరస్తాలో ధర్నా!



పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నాయకులు చేసిన గుడికుంట్ల తండా సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గిరిజన సంఘాలు కదంతొక్కాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజన ముఖ్య నాయకులు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో భారీ ధర్నాకు దిగారు. ప్రజాప్రతినిధిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జనగామ జిల్లా పాలకుర్తి కేంద్రంలో గిరిజన సంఘాల నిరసనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గుడికుంట్ల తండా సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్‌పై జరిగిన దాడి ఘటనపై గిరిజన నేతలు భగ్గుమన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన గిరిజన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు.

ఒక గిరిజన ప్రజాప్రతినిధిపై దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సర్పంచ్ మహేందర్ నాయక్‌పై దాడి చేసిన బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

గిరిజన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నిరసనకారులు కోరారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తామంతా ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ ఘటనను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించిన నేతలు.. సర్పంచ్‌కు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపేది లేదని తేల్చి చెప్పారు.

— Bommeraboina Hareesh, Warangal

వరంగల్: ఇది అడివా.. ఆసుపత్రా?వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి పరిస్థితి.



వరంగల్: ఇది అడివా.. ఆసుపత్రా?

దీనస్థితి కలచివేస్తోంది. వారం రోజులుగా వెయిటింగ్ హాల్లోనే ఉన్న ఆయనకు కనీసం బెడ్, వైద్యం, తాగునీరు కూడా అందడం లేదని తోటి రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో కదల్లే ని స్థితిలో ఉన్న వృద్ధుడు మలమూత్రాలతో తడిసిన దుస్తుల్లో దీనంగా కనిపిస్తున్నాడు. ఇప్పటికైనా ఆస్పత్రి అధికారులు స్పందించి ఆయనకు వైద్యం, సంరక్షణ అందించాలని పలువురు కోరుతున్నారు.

— Bommeraboina Hareesh, Warangal

జనగామ జిల్లా పాలకుర్తిలో ఉద్రిక్తత నెలకొంది...



పాలకుర్తిలో ఉద్రిక్తత

జనగామ జిల్లా పాలకుర్తిలో ఉద్రిక్తత నెలకొంది. సర్పంచ్ మహేందర్ నాయక్ నాయకుల దాడికి నిరసనగా గిరిజన సంఘాలు ఆందోళన చేసేందుకు సన్నద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీస్ బలగాలను రాజీవ్ చౌరస్తాలో మోహరించారు. MLA క్యాంపు కార్యాలయం ముట్టడిని అడ్డుకుంటున్నారు. పలువురు సంఘాల నేతలను అదుపులోకి తీసుకున్నారు.

— Bommeraboina Hareesh

జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బంద్ ప్రకటన



కొడకండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం బంద్

జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ పొన్నం వెంకన్న ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి వ్యాపార, విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

— Bommeraboina Hareesh